## బీఆర్ఎస్‌తోనే గిరిజనుల అభివృద్ధి

- ప్రతి వీధిలో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం
- పచ్చదనం, పరిశుభ్రతతో ఆహ్లాదం పంచుతున్న పంచాయతీలు
- బీఆర్ఎస్ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియా నాయక్
- కాంగ్రెస్ నుంచి 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

బయ్యారం, నవంబర్ 13: స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి గిరిజన గ్రామాలు, తండాలు, గూడేలను గ్రామ పంచాయతీలుగా మార్చి అన్ని విధాలా అభివృద్ధి చేశారని పార్టీ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియా నాయక్ అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేశ్ ఆధ్వర్యంలో మండలంలోని పెంకుతండాకు చెందిన కాంగ్రెస్, గ్రామశాఖ అధ్యక్షుడు గుగులోత్ సురేశ్, చింత నారాయణతో పాటు రామచంద్రాపురం, పెంకుతండా, చింతోని గుంపు గ్రామాలకు చెందిన 50 కుటుంబాలు సోమవారం బీఆర్ఎస్‌లో చేరాయి. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారని తెలిపారు. సమైక్య పాలనలో ఏజెన్సీలోని రహదారులు సైతం అధ్వానంగా ఉన్నాయని, కానీ తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ గ్రామాలను అభివృద్ధి చేయడంతో పచ్చదనం, పరిశుభ్రతతో కళకళ లాడుతున్నాయని తెలిపారు. దశాబ్దాలుగా పోడు భూముల సమస్యలతో ఇబ్బంది పడుతున్న గిరిజనులకు హక్కు పత్రాలు అందజేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడుతున్న బీఆర్ఎస్‌కు గిరిజనలు మద్దతు ఇవ్వాలని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో రామచంద్రు, కల్యాణ్, కిరణ్, రాంబాబు, సీతారాములు, ప్రసాద్, రమేశ్, లింగస్వామి తదితరులు ఉన్నారు.



కండువాకప్పి సురేశ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ



ప్రచారంలో మాట్లాడుతున్న హరిప్రియా నాయక్

## ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా..

- బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గంలో సమగ్రాభివృద్ధి
- కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే హరిప్రియా నాయక్
- గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం

టేకులపల్లి, నవంబర్ 13: 'స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో ఇల్లెందు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా.. మరో సారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా' అని బీఆర్ఎస్ ఇల్లెందు అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ అన్నారు. ఆదివారం టేకులపల్లి మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత రామచంద్రునిపేటలో చర్చిలో పార్టీ మండల కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం రామచంద్రునిపేట, తోలెం రామయ్య గుంపు, మురుట్ల గ్రామంలో ప్రచారంలో భాగంగా గ్రామ సెంటర్లలో స్థానిక సర్పంచ్ ఈసాల ఉపేందర్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గిరిజన గ్రామాలను అభివృద్ధి చేసి, పోడు భూముల సమస్యలను పరిష్కరించిన ఘనత కేసీఆర్‌దే అనారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం అనేక పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. 'కేసీఆర్ నాయకత్వంలో ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని, ఆదరించి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని వివరించారు. ఇల్లెందు నియోజకవర్గ రూపురేఖలు మార్చాను. అభివృద్ధి సంక్షేమంలో సీఎం కేసీఆర్ సహకారంతో అనేక బీటీ, సీసీ రోడ్లను నిర్మించా. చెక్ డ్యాంలు, ప్రతి ఇంటికీ తాగునీరు, 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న రాష్ట్రం ప్రపంచంలోనే తెలంగాణ ఒక్కటే అని చెప్పారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా తనను మరోసారి దీవించాలని కోరారు. అనంతరం బోడు, బోడు కొత్తగూడెం, లాక్యతండా, మొక్కంపాడు, మొక్కంపాడుతండా, ఎర్రయిగూడెం, కారేపల్లితండా, పెట్రాంచెలక, బద్దుతండా, తుమ్మలచెలక గ్రామాలలో నిర్వహించిన ప్రచారంలో ప్రజలు హరిప్రియా నాయక్‌కు పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, బోడ బాలూనాయక్, బానోత్ రామానాయక్, బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, కంభంపాటి చంద్రశేఖర్‌రావు, ధరావత్ బాలాజీ, ఇస్లావత్ బాలూనాయక్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్‌కు స్వాగతం పలికిన దిండిగాల రాజేందర్



ఇల్లెందు, నవంబర్ 13: పినపాక నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ సోమవారం సబాస్థలి సమీపంలోని హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఉన్నారు.

## నాలుగు నామినేషన్‌ల తిరస్కరణ

ఇల్లెందు, నవంబర్ 13: ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికకు 34 మంది అభ్యర్థులు 59 నామినేషన్ సెట్లను సమర్పించారు. సోమవారం పరిశీలన అనంతరం సరైన పత్రాలు సమర్పించని కారణంగా నాలుగు నామినేషన్‌లను తిరస్కరించినట్లు ఆర్వో కాశయ్య తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గుగులోత్ రవి, యుగతులసి పార్టీకి చెందిన ఇస్లావత్ వినోద్, స్వతంత్ర అభ్యర్థులు కరపటి గోపాల్‌రావు, బానోత్ విజయలక్ష్మిల నామినేషన్లను తిరస్కరించామన్నారు.

## కార్మిక వ్యతిరేకి బీజేపీ ప్రభుత్వం: ఏపూరి

ఇల్లెందు, నవంబర్ 13: కార్మికులకు వ్యతిరేకంగా అనేక నల్ల చట్టాలు తెచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేకిగా మారిందని ప్రజా గాయకుడు, బీఆర్ఎస్ నాయకుడు ఏపూరి సోమన్న దుయ్యబట్టారు. సోమవారం పినపాకలో జరిగిన సీఎం ప్రజా ఆశీర్వాద సభకు హాజరై తిరిగి హైదరాబాద్ వెళ్తూ ఇల్లెందులో ఆటోడ్రైవర్లతో మాట్లాడారు. కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం త్రైమాసిక పన్నును రద్దు చేసి ఆటో డ్రైవర్లకు ఊరటనిచ్చిందని గుర్తు చేశారు. దేశానికి వెన్నుముకైన రైతులను దెబ్బతీసే మూడు చట్టాలను తీసుకొచ్చి రైతు వ్యతిరేకిగా మారిందన్నారు. దేశంలోని రైతులందరూ తిరగబడి ఢిల్లీలో 13 నెలల పాటు ఆందోళన చేశారన్నారు. ఆ ఉద్యమంలో సుమారు 750 మంది రైతులు చనిపోతే ప్రధాని మోదీ దిగివచ్చి ఆ చట్టాలను వెనక్కు తీసుకున్నాడని తెలిపారు. మరో వైపు ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా అమ్మేస్తు నిరుద్యోగుల ఉసురు పోసుకుంటాన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డిజిల్, వంట గ్యాస్ ధరలను పెంచి పేదల పొట్టకొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని ప్రజా కంఠక పాలనకు రానున్న రోజుల్లో చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. సోమన్నను కలిసిన వారిలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి కుంటా నవాబ్, బీఆర్ఎస్ అనుబంధ ఆటో యూనియన్ నాయకులు సైదులు, రమేశ్, అశోక్, చందు, సలీం, మల్లేశ్, సదా, షఫి, చిన్నయ్య, విజయ్, వీఎస్ భద్రం తదితరులున్నారు.

## అమెరికాలో వైద్య విద్యార్థిని మృతి

### కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ కవిత

కురవి(సీరోలు), నవంబర్ 13: అమెరికాలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థిని మృతి చెందగా ఆదివారం సీరోలు మండలంలోని కాంపల్లి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామానికి చెందిన వడ్డెపల్లి పుల్లయ్య కుమార్తె నీరజ(28) అమెరికాలోని మెస్సీరీ రాష్ట్రంలోని లూయిస్ యూనివర్సిటీలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్నది. గత నెల 28న మార్కెట్‌కు వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఆదివారం రాత్రి మృత దేహం కాంపల్లికి తీసుకొచ్చి అంత్యక్రియలు జరిపించారు. విషయం తెలుసుకున్న ఎంపీ మాలోత్ కవిత సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తల్లిదండ్రులను ఓదార్చారు. ఎంపీ వెంట పెద్ది వెంకన్న, పెద్ది అనిల్ తదితరులు పాల్గొన్నారు.



నీరజ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ కవిత

## రాజశ్యామల, చండీయాగాలు చేసిన హరిప్రియ దంపతులు



యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియ, హరిసింగ్ దంపతులు

టేకులపల్లి, నవంబర్13: ఇల్లెందు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, హరిసింగ్‌నాయక్ దంపతుల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు మండలంలోని దాస్‌తండా గ్రామంలోని వారి స్వగృహంలో సోమవారం వేద పండితులు రాజశ్యామల యాగం, చండీయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లెందు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, తలపెట్టిన ప్రతి పనిలో విజయం సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటా..

- ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్
- నియోజకవర్గంలో బీఆర్ఎస్‌లోకి భారీగా చేరిక
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే





గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ, మాట్లాడుతున్న హరిప్రియ

టేకులపల్లి, నవంబర్ 13: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రస్తుత ఎన్నికల్లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలకు ఆకర్షితులై నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటానని ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థిని, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీకి చెందిన గంగారం ఉప సర్పంచ్ జోగ సునీత, మెళ్లమడుగు ఉపసర్పంచ్ ఈసం నరేశ్ బీఆర్ఎస్ నాయకుడు ఇస్లావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో గంగారం, సపంత్‌నగర్ గ్రామానికి చెందిన 100కుటుంబాలు ఎమ్మెల్యే హరిప్రియానాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ కండవా కప్పి ఆహ్వానించారు. అలాగే మెళ్లమడుగు సెంటర్‌లో నాయకులు కంభంపాటి చంద్రశేఖర్‌రావు, శ్రీనివాసచౌదరి ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ ఈసం నరేశ్, 50 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన నచ్చి పార్టీలో చేరుతున్నామనారు. అనంతరం ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ.. పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, పార్టీని నమ్ముకుని వచ్చిన వారిని కంటికి రెప్పలా కాపాడుతామని తెలిపారు. కార్యక్రమంలో చింతోని చెలక సర్పంచ్ ఈసం నీలమయ్య, నాయకులు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, బానోత్ రామనాయక్, కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, బోడ బాలునాయక్, ఇస్లావత్ బాలునాయక్, దళపతి శ్రీనివాసరాజు, కుమ్మరి కిరణ్, ఆంతోటి రాకేశ్, కాలే అభినయ్, బానోత్ రవీందర్, బాలాజీ నాయక్, జాలది అప్పారావు, స్థానికులు జోగ శోభన్, రవీందర్, భారతి, గీత, దొర జోగ ప్రసాద్, పటేల్ కోర్స సమ్మయ్య, కంగల హరి, కారం రవి, కోటేశ్వరరావు, పాపారావు, కృష్ణ పాల్గొన్నారు.